# అనూరాధ

శ్రీ.డి. వెంకటేశ్వర్లు.

[ముందు, ఓమాట: పెండ్లికొడుకు, తన జీవితచరిత్రలో—నూరు పేజీలు గల పుస్తకంలో—అరవై పేజీలు చదివాడు. పెండ్లికూతురు, పదిహేడ్లపిల్ల ఇప్పుడీ. యిద్దరికీ వివాహం! మిగతా నలభై సంవత్సరాలూ, పెండ్లికొడుకు జీవించగలడా? ఏ మూడేళ్ళో జీవించి, కళ్ళుమూస్తే జీవితపర్యంతం కష్టాలను, ఇటు మానసికంగానూ, అటు సాంఘికంగానూ, అనుభవించాల్సిందెవరు? జీవితాంతంవరకూ. హీనంగా చూడబడేదెవరో, ఊహించుకోండి......రచయిత]

ఇప్పుడు, అనూరాధ కాలేజీలో యింటర్మీడియేట్ [illegible]. మిగతా. కాలేజీ గర్ల్స్ రోజుకోరకపు చీర, జాకెట్టూ తొడుక్కుని వస్తుంటే, అనూరాధ మాత్రం, తెల్లని చీర, తెల్లని జాకెట్టూ—చేతిఅంచులకు మాత్రం, తన అక్కెనలేదూ వుంటుంది. ఇంతే ఇంతకన్నా వేరే డ్రస్సును వేసుకొని ఉండగా అనూరాధను ఎవ్వరూ చూడలేదు.

లెక్చరర్ వంక చూడదు. పక్కని స్నేహితురాండ్రతోనైనా, కంటున మాటాడదు. పోని 'వెయిటింగ్ రూం' లో నన్నా, మిగతాపిల్లలకు మల్లే; చాటర్ బాక్స్ లాగ వాగదు. ఎప్పుడూ; యోగినిలా వుంటుంది. ఒకనాడు, తెనుగు లెక్చరర్ కుమార విజయంలోని పాఠం చెపుతున్నాడు. లెక్చరర్ నోరు కొంచం శృతిమించింది. అందులో, 'లౌ సీన్' గల ప్రకరణం; యువతీయువకులు, ఇంకో మోతాదు అధికం చేశాడు. అనూరాధ వైపు చూశారు.

ఇహ, అలా వెళ్లి పోటాన్కి కారణం:

నిజంగా, ఆ పిల్లలకు—అనూరాధకు—ఆ వయస్సులో పెళ్ళిచేసి, భర్తపేరు చెప్పిస్తుంచడమంటే, అప్పుడే మాటలు నేర్చుకుంటున్న పిల్లచాత, పెద్ద సంస్కృతపదం చెప్పించడం లాటిదే!

"చెప్పు, అనూ! 'హనుమచ్ఛాస్త్రి గారూ!' అని, అనమ్మా!" అంటూ, చుట్టూ జేరిన పెద్దమనుష్యులు—ఏళ్ళకు పెద్ద వాళ్ళుగాని, చేసేపనులకు కాదు—అనూరాధను ఒత్తిడిచేస్తే, నోరు తిరక్క, పాపం! "అనుముచ్చ..." అని, అంటూంటే, నవ్వు వచ్చినా, ఆ పెద్దమనుష్యు లెవ్వరూ నవ్వలేదు—పెండ్లికొడుకు సిగ్గుపడ్తాడని. కాని, హనుమచ్ఛాస్త్రి మాత్రం నవ్వేడు, కొంతమంది ఆ నవ్వుముఖాన్ని చూశారు;" అరెరె! పెండ్లికొడుకుకి, యింకా పళ్ళు రాలేదు! మన 'అను' కన్న చిన్నవాడేమో!" అని, ఎవరో అతను, ప్రక్కనున్నాయనతో, మెల్లిగా అన్నాడు. అసలు విషయం: ఆయనగారికి పళ్ళూడిపోయాయ్. ఇక రావు!

తగిన వయస్సు, మాటాడేందుకులేదు కాబట్టి, అనూరాధ తనభర్తపేరును సరిగా వుచ్ఛారణ చేయలేకపోయింది. తగిన వయస్సుండీకూడా, ఆ బోసినోట్లోంచి వచ్చిన ప్రతి పలుకూ, తత్తరపు పలుకుల్లాగున్నాయ్. ఇంతకూ, ఈ విషయం ఎలాగున వుందంటే, పెండ్లి చూసేందుకు వచ్చిన చాకలాడు—నత్తివాడు—నూతన వధూవరుల నత్తిమాటల్ని విని, తన అభిప్రాయాన్ని, నత్తిపలుకులతో, "దొందు,

దొందే!'' అని చెప్పాడట. ఈ సంఘటనలో, వధువు అమాయికత్వాన్ని, వరుని మూర్ఖత్వాన్ని చూసి చాలా జాలి పొందినవాళ్ళూ, ఆశ్చర్యపొందినవాళ్ళూ లేకపోలేదు.

పెండ్లి, ఐపోయింది. పాపం! మూడో పెళ్ళాం రెండో పెళ్ళాం పోయిన, రెండేళ్ళకల్లా, మళ్ళీ కొంపలో పాదం పెట్టనున్నది. ఈ సంతోషంతో, శాస్త్రి నిత్యానందుడయి పోతున్నాడు. ఒక్కోసారి, తనకు తానే, ఆశ్చర్యంపొందుతూంటాడు - కారణం ఏమిటంటే, ఆ వయస్సులో, శాస్త్రికి పెళ్ళవుతుందనుకున్న వాళ్ళు లేరు. తను, ఎవరెవరికి ఏఏ బహుమానా లిస్తానన్నాడో, అన్నీ ఇచ్చేశాడు. ఇంతకూ, అరవై ఏళ్ళవాడు, ఎనిమిదేళ్ళ పిల్లను చేసుకున్నాడంటే, ఎంతో గర్వించ తగ్గ విషయంగా వుందా వృద్ధజంబూకానికి!

జీవితంలో, కొన్నికొన్ని వయస్సులలో, కొన్ని రకాల అనుభవాలూ, కోర్కెలూ, వ్యాధులూ కల్గుతూంటయ్ - సహజంగా. అందులో, యాభై సంవత్సరాల వయస్సుగాని దాటిందంటే, 'పెద్దవారు; తమరాకకు ఎదురుచూస్తున్నాం!' అని, యమలోకం నుండి, ఆహ్వానాలూ, సూచనలూ, వుంటాయ్. శాస్త్రి యొక్క వయస్సుకు అనుగుణ్యంగా, ఏదో వ్యాధి పీడిస్తోందాతన్ని!

అనూరాధలో, నూతన తేజస్సూ, యవ్వన రేఖలూ, పొడమినయ్; కాని, భర్తమాత్రం, రోజు రోజుకీ, నడుం వాల్చుతున్నాడు.


మహాభల్లాతకి లేహ్యము

సర్వవిధములగు కుష్ఠములను సమూలముగా నాశనమొనరించు దివ్యౌషధము. కారకములు పొడలు మొదలగువానిని 10 మోతాదులతో తగ్గించును. అనుపానంతో 40 దినములకు రూ. 12-0-0. వలయువారు:

డాక్టర్ డి. నరసింహాచార్యులు
ఈగావారిపాళెం,
మాదరపాకం పోస్టు, చంగల్పట్టు జిల్లా.


అనూరాధకు పద్యాలు గేళ్ళు వచ్చాయి. చదివే, చదివే 'ఫిష్టపారం' ఆపుచేయించారు— లోకులు చూస్తే సహించరని. దానికి తోడుగా ఆమెలో, క్రొత్తమార్పుకూడ కల్గింది.

అనూరాధ కాపరాని కొచ్చింది. తను ఆమెకు భర్తని, ఆమెను హింసపెట్ట వచ్చునీ అనుకుంటాడు. తనాతనికి, అర్థాంగి; సంసారలో యిద్దరికి సగపాలు వుందని అనూరాధ అనుకుంటుంది. కాని, ఇంట్లోని ప్రతివిషయంలోనూ తనదే పైచెయ్యిగా వుండాలంటాడాతను — — వుంచుకుంటున్నాడు కూడా.

"నీవు చదువు చదివి, ఉద్యోగం సంపాదించి నన్నుపోషించ నక్కర్లేదు. కాని నీవు చదువుకునే ఆ కాస్సేపు నా కాలు పిసికితే, పాపమటే?" తీరుబడిగా వుండి, అనూరాధ ఎదన్నా పుస్తకం చదువుకొంటూంటే, ఆమెకు వినిపించే మాటలివి.

"అసలు, నిన్ను పెళ్ళిచేసుకోటం బుద్ధితక్కువతనం. ఎప్పుడూ, ఆ రౌడీ నవలల్ని చదవొద్దని చెప్పలా."

* * *

ఇహ, జీవితచరిత్రకు ఉపసంహార వాక్యం మొదలుపెట్టుతున్నాడు, హనుమచ్ఛాస్త్రి——తనకు వచ్చిన దగ్గూ ఆయాసంవల్ల, అనూరాధకు తీరని కోరికలు చాలావున్నాయి. ఆకోర్కెలు అనూరాధకే కాక, ఆమె తల్లిదండ్రులకూ్కడాను?

మూడునెల్లు గడిచాయి. శాస్త్రి కుషించి శల్యమయి పోయాడు. అతనితోపాటు, అనూరాధ కూడా. పౌర్ణమి వెళ్ళిపోయింది. చంద్రుడు క్షీణించిపోతున్నాడు. అమావాస్య వస్తోంది. పతితోడిదే ప్రపంచ మనుకున్న అనూరాధ జీవితానికే, ఇది అమావాస్య!

"నీజీవితంలో, కీర్తిరావాలంటే. శీలవతిగా వుండు." భర్త, అనూరాధతో, అన్నాడు. ఇంత

కన్నా, అతని అవసానదశలో, గొప్పవాక్యం మరో మాటి లేదు. అతని, ఆత్మమాత్రం, ఎగిరిపోయింది— ఆకాశవీధుల్లోకి పోయిన పావురంలా.

అనూరాధ భర్తతో కాపురం చేసింది ఒక్క సంవత్సరం మాత్రం! ఆ ఒక్క సంవత్సరాన్ని చదువు వదిలేసింది — భర్తగాని పరలోకగతుడు కాక పోయినట్టయితే, ఆమె చదివేది కాదు—, తానొకయింటికి రాణినయ్యానని విఱ్ఱవీగింది. భర్త పోయాడు. మళ్ళీ, తన చదువును పూర్తిచేసుకొని, వుద్యోగం సంపాదించుకోవాలనే, యిచ్ఛతో స్కూల్ ఫైనల్ చదువు పూర్తిచేసింది. ఈ సంవత్సరం, ఇంటర్మీడియేట్ జూనియర్.

ఇక, మళ్ళీ మొదటినుంచీ, ఆలకించండి! క్లాసులో, తెలుగు లెక్చరర్, 'కుమార విజయం లోని రసికఘట్టం చెప్తూన్నారు. అనూరాధ, లేచి వెళ్ళిపోయింది కారణం?' తనకు జీవితంలో, కీర్తిరావాలంటే, శీలవతిగా వుండు' అన్న భర్త మాటలు గుర్తుకొచ్చినయ్. అలాంటి మాటలు— లెక్చరర్ చెప్పేమాటలు — వింటే, అనూరాధ హృదయానికి మాత్రం, మంటే మంటే, కొరివిమీద, నేతిచుక్క వేసినట్లు!

ఇప్పటి అనూరాధ పూర్వగాథ 'అమరగాథ' ఈమె పూర్వగాథ తెల్సినవాళ్ళు కాలేజీలో బహు కొద్దిమంది. ఆ కొద్దిమందీ. ఆమెను ఒక దేవతగా భావిస్తారు. ఆమె కథ తెలియనివాళ్ళకు, ఆమె బుద్ధిచెప్ప దల్చుకుంది.

ఇంతకూ, ఆమె నూరేళ్ళ జీవితంలోనూ, ఇప్పటికి పదహారేళ్లు జరిగాయ్. మిగతా జీవిత చరిత్ర ఎలాగుంటుందో, అసలు, ఆమె ఎలా రచించ దల్చుకుందో, ఎవరికెరుక?—


మేము

మేలైన చీరలను, పంచలను, తువ్వాళ్లను, దుప్పట్లు మొదలైన వాటిని తయారు చేస్తాము.

రంగు, మన్నిక, నేత గ్యారంటీ. చేనేత వస్త్రాలను టోకు, చిల్లర వ్యాపారస్థులకు ప్రభుత్వమువారు ఏర్పరచిన కంట్రోలు ధరలకు సప్లై చేయబడును.

మ్యానుఫ్యాక్చరర్లు:

ప్రభాత్ హాండ్ లూమ్స్

కరూర్ (ఎస్. ఐ. రైల్వే)

**PRABHAT HANDLOOMS, KARUR, (S. I. R.)**

Telegram : PRABHAT.